సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

ఒకరిద్దరు పార్టీ మారితే నష్టమేమీ లేదు

- ఉన్నోళ్లే అసలు సిసలైన బీఆర్ఎస్ సైనికులు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

పెన్‌పహాడ్, మే 9 : తమ స్వలాభం కోసం ఒకరో, ఇద్దరో పార్టీ మారితే బీఆర్ఎస్‌కు వచ్చిన నష్టమేమీ లేదని, అది వారి కర్మ అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. నల్లగొండ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని పెన్‌పహాడ్ మండలం గుడిబండతండాలో గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పోలింగ్ రోజు అనుసరించాల్సిన వ్యూహాలపై క్యాడర్‌కు దిశా నిర్దేశం చేశారు. వలస పక్షులు వస్తూ పోతుంటాయని, వారితో జరిగే నష్టమేమీ లేదని, పార్టీలో ఉన్నవారే అసలు సిసలైన బీఆర్ఎస్ సైనికులని అన్నారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలంతా తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని, తమకు జరిగిన నష్టాలపై ప్రజలే వివరిస్తున్నారని తెలిపారు. మే 13న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఓటు అనే ఆయుధంతో కర్రు కాల్చి వాత పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కేసీఆర్‌కే సాధ్యమని, భవిష్యత్తు బీఆర్ఎస్ పార్టీదేనని పేర్కొన్నారు. పార్టీ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోసం గులాబీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దొంగరి యుగంధర్, సింగిల్ విండో చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, నాయకులు నాతాల జానకిరాంరెడ్డి, పొదిల నాగార్జున, గంగారపు శ్రీను పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

విద్యతోనే ప్రగతి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్
- పదో తరగతిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు సన్మానం

సూర్యాపేట, మే 9 : విద్యతోనే ప్రగతి అని, విద్యార్థులకు గుణాత్మకమైన విద్యనందించడం ద్వారా పదో తరగతి వార్షిక ఫలితాల్లో జిల్లాలో మంచి ఫలితాలు సాధించినట్లు కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో పదో తరగతి ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, నాణ్యమైన విద్య అందించడంతో ఉత్తమ ఫలితాలు సాధ్యమైనట్లు తెలిపారు. ముఖ్యంగా మండల స్థాయి కమిటీలు, జిల్లాస్థాయి ప్రత్యేక అధికారులను నియమించి అన్ని పాఠశాలల్లో విద్యా బోధనను మెరుగుపరిచినట్లు చెప్పారు. జిల్లాలో 354 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించడం అంటే సాధారణ విషయం కాదన్నారు. ముమ్ముందు కూడా ఉపాధ్యాయులు ఇదే విధంగా సమిష్టి కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో జిల్లా 6వ స్థానంలో నిలిచినట్లు వెల్లడించారు. అనంతరం డీఈఓ అశోక్, విద్యార్థులను మెమోంటోలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏడీ శైలజ, మండల విద్యాశాఖ అధికారులు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

అబద్ధపు గ్యారెంటీలతో అధికారంలోకి కాంగ్రెస్

- లోక్‌సభ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి
- మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

నూతనకల్, మే 9 : అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధపు ఆరు గ్యారెంటీలతో ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. ఐదు మాసాలు గడిచినా హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైనట్లు తెలిపారు. గ్రామాలు, తండాల్లో మార్పు మొదలైందని మాజీ సీఎం కేసీఆర్ కావాలి రావాలి అని ప్రజలు కోరుకుంటున్నట్లు చెప్పారు. గురువారం మండలంలోని యడవెల్లి గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమ పథకాలను పట్టించుకోకుండా మాజీ సీఎం కేసీఆర్‌పై వ్యక్తిగత దుర్భాషలకు దిగుతున్నట్లు మండిపడ్డారు. ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డికి లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. కేసీఆర్ బస్సు యాత్రకు ప్రజల్లో విశేష స్పందన వచ్చిందని, యాత్రను చూసి కాంగ్రెస్ నాయకులకు వణుకు పుడుతుందన్నారు. భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డి రాహుల్‌గాంధీ సంతకాన్ని ఫార్జరీ చేసి పార్టీ నుంచి సస్పెండ్ అయ్యారని, అలాంటి వ్యక్తికి కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందని విమర్శించారు. మచ్చలేని నాయకుడు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య, వైస్ ఎంపీపీ జక్కి పరమేశ్, నాయకులు బత్తుల సాయిల్‌గౌడ్, చూడి లింగారెడ్డి, గుగులోతు నర్సింగ్‌నాయక్, గాజుల తిరుమలరావు, గాడ్దుల లింగరాజు, బత్తుల విజయ్‌కుమార్, బత్తుల విద్యాసాగర్, తాడూరి లింగయ్య,

పులుసు వెంకన్న, మొగుళ్ల వెంకన్న, వీరమల్ల యాదగిరి, కరుణాకర్‌రెడ్డి, వెంకన్న, లింగమల్లయ్య, బుచ్చయ్య, రాంరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలి

- డీఎంహెచ్ఓ కోటాచలం

సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ కోటాచలం

హుజూర్‌నగర్, మే 9 : ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. గురువారం పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నమోదైన ప్రతి గర్భిణికి పల్లె దవాఖాన, పీహెచ్ సీలో పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పు జరిగేలా వైద్యులు, సూపర్‌వైజర్లు, ఆశలు ప్రోత్సహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రొగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వెంకటరమణ, జయ శ్యాంసుందర్, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, నజియా, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ కరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

తెలంగాణకు బీఆర్ఎస్సే శ్రీరామ రక్ష

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఒంటెద్దు నర్సింహారెడ్డి

పెన్‌పహాడ్, మే 9 : కాంగ్రెస్ దోపిడీకి తెలంగాణ గురికాకుండా ఉండాలంటే బీఆర్ఎస్‌ను ప్రత్యామ్నాయంగా ప్రజలు భావిస్తున్నారని, తెలంగాణకు బీఆర్ఎస్స్ శ్రీరామ రక్ష అని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. ఈ నెల 13న జరిగే లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గురువారం మండల పరిధిలోని అనంతారంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. అలాగే ఎంపీపీ నెమ్మాది భిక్షం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దొంగరి యుగేంధర్ పెన్‌పహాడ్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మామిడి అనితాఅంజయ్య, బీఆర్ఎస్ నాయకులు తూముల ఇంద్రసేనారావు, వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, మిర్యాల వెంకటేశ్వర్లు, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పొదిల నాగార్జున, దంతాల వెంకటేశ్వర్లు, ఎగ్గడి మురళి, రాధాకృష్ణ, గోపి, బొల్లెద్దు వినోద్, చిట్టెపు నారాయణరెడ్డి, మామిడి అంజయ్య, పొంతటి మల్లారెడ్డి, గుడిపూరి రవి, దండెంపల్లి సత్యనారాయణ, దాసరి శ్రీను, పరంధాములు, జినకల నాగార్జున, మస్తాన్, విజయ్, జానయ్య పాల్గొన్నారు.

పని చేసే పార్టీకే పట్టం కట్టాలి

అర్వపల్లి : పని చేసే పార్టీకే ప్రజలు పట్టం కట్టాలని జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. యోగానంద లక్ష్మి నర్సింహస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి అర్వపల్లి మండల కేంద్రంలో క్యామ మల్లేశ్‌యాదవ్ గెలుపును కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు బూత్ స్థాయిలో కష్టపడి పనిచేసి గెలుపునకు కృషి చేయాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తూ డమ్మి ఈవీఎం ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బైరబోయిన సునీతారామలింగయ్య, ఎంపీటీసీ కనుక పద్మాశ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు కడారి నరేశ్, నాయకులు మామిడాల రాజలింగం, పెద్దలు ఉశయ్య, ప్రభు, మల్లేశ్, యోగానందం, రాంబాబు, నాగరాజు, సంపత్, నరేశ్ పాల్గొన్నారు.

మోసం చేయడం కాంగ్రెస్ నైజం

ఆత్మకూర్.ఎస్ : నాటి నుంచి నేటి వరకు ప్రజలకు అబద్దాలు చెప్పి మోసం చేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులకు అలవాటుగా మారిందని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మర్ల చంద్రారెడ్డి, మండలాధ్యక్షుడు తూడి నర్సింహారావు అన్నారు. మండల పరిధిలోని ఏపూరు, ఆత్మకూర్.ఎస్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాటి ఊసే ఎత్తడం లేదని దుయ్యబట్టారు. మళ్లీ లోక్‌సభ ఎన్నికలు రాగానే పథకాలను అమలు చేస్తామంటూ ప్రజలను మభ్య పెడుతున్నట్లు తెలిపారు. ప్రజలు ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారెంటీలు ఏమైనాయని నిలదీయాలన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, ముద్దం కృష్ణారెడ్డి, బత్తుల ప్రసాద్, ఎంపీటీసీలు మిర్యాల వెంకట్‌రెడ్డి, దామిడి మంజుల, కానాల మల్లారెడ్డి, బ్రహ్మం, శానబోయిన సుధాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలి : జడ్పీటీసీ జీడి భిక్షం

సూర్యాపేట రూరల్ : లోక్‌సభ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ జీడి భిక్షం కోరారు. మండలంలోని సఫవత్‌తండాలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు, నాయకులు లాలునాయక్, సైదులు, వాసుదేవరెడ్డి, నాగరాజు, వినోద్, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి : నరోత్తంరెడ్డి

తిరుమలగిరి : లోక్‌సభ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పార్టీ మండల నాయకులు తిరుమలగిరిలోని 12వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమని తెలిపారు. నాయకులు నరోత్తంరెడ్డి, కొంపెల్లి రామూర్తి, ఎండీ.షకీల్, జాహెద్‌అలీ, సోమాచారి, సోమరాజు, పాలబిందెల శేఖర్, నర్సయ్య, భిక్షపతి, శంకర్, మల్లయ్య, పరశురాములు, సందీప్, మహేశ్, యాకస్వామి పాల్గొన్నారు.

ఈటూరు గ్రామంలో..

నాగారం : మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో క్యామ మల్లేశ్ గెలుపును కోరుతూ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య ఆధ్వర్యంలో స్థానిక నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు యారాల రామిరెడ్డి, మండల అధికార ప్రతినిధి చిల్లర చంద్రమౌళి, కూరం వెంకన్న, మండల యూత్ అధ్యక్షుడు ఈదుల కిరణ్‌కుమార్, మహేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు గొడిశాల యాదగిరి, కన్నెబోయిన శ్రీను, నాగరాజు, మహేశ్, రామచంద్రయ్య, రాజు, కరుణాకర్ పాల్గొన్నారు.

కృష్ణారెడ్డి గెలుపే ధ్యేయంగా ఇంటింటి ప్రచారం

నేరేడుచర్ల : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపే ధ్యేయంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు నేరేడుచర్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీయే శ్రీరామరక్ష అని, కేసీఆర్‌పై నమ్మకంతో కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు చిత్తలూరి సైదులు, ఎల్లబోయిన లింగయ్య, మాజీ జడ్పీటీసీ నారాయణరెడ్డి, గ్రంథాలయ మాజీ చైర్మన్ గర్రం మార్కండేయ, నాయకులు పిచ్చిరెడ్డి, చిన్నయ్య, శ్రీను, రాజేశ్, సుందరయ్య, రాము, వినాయకరావు, వెంకన్న, సైదిరెడ్డి, వెంకట్‌రెడ్డి, హుసేన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలోనే అన్ని వర్గాలకు న్యాయం : వెంకటరమణారెడ్డి

గరిడేపల్లి : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ మండల నాయకుడు గుత్తికొండ వెంకటరమణారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎల్గూరి సత్యనారాయణరెడ్డి మండలంలోని గంగానగర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు తగిన న్యాయం జరిగిందన్నారు. పేద ప్రజల జీవితాలు బాగుపడాలంటే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని పేర్కొన్నారు. ప్రచారంలో నాయకులు నట్టె సత్యనారాయణ, కుక్కునూరి అంజయ్య, నట్టె సైదయ్య, శీలం అనంతరెడ్డి, వెంకట్‌రెడ్డి, రాములు, జానకిరాములు, వీరయ్య, విజయ్, కనకాల్‌రెడ్డి, సైదిరెడ్డి పాల్గొన్నారు.

తొగర్రాయిలో ఇంటింటి ప్రచారం

కోదాడ రూరల్ : కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని తొగర్రాయి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, బాలెబోయిన వేలాద్రి, పసుపులేటి రామారావు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మునగాల మండలంలో..

మునగాల : మండలంలోని మునగాల, కలకోవ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ కోదాడ ఇన్‌చార్జి కటికం సత్తయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు తొగరు రమేశ్, సీనియర్ నాయకుడు సుంకర అజయ్‌కుమార్, కలకోవ మాజీ సర్పంచ్ సుజాత, ఎంపీటీసీ భవాని, మునగాల, తాడ్వాయి సహకార సంఘం చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, నాయకులు వెంకట్‌రెడ్డి, ఉడుం కృష్ణ పాల్గొన్నారు.

మోతె : కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ నాయకుడు పచ్చిపాల వేణు, మండలాధ్యక్షుడు శీలం సైదులు కోరారు. మండలంలోని రాఘవాపురం, నామవరం, బుర్కచర్ల గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆరెలింగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్‌రెడ్డి, నాయకులు మిక్కిలినేని సతీశ్, గుగులోతు శంకర్‌నాయక్, పిట్టల నగేశ్, గుండాల గంగులు, మండవ కృష్ణ, పుల్లయ్య, లింగయ్య, ప్రవీణ్, వెంకన్ననాయక్ పాల్గొన్నారు.

మైనార్టీలను గుర్తించింది బీఆర్ఎస్సే : కార్మిక విభాగం జిల్లా కార్యదర్శి నయీమ్

కోదాడ టౌన్ : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి ముస్లిం మైనార్టీలంతా అండగా నిలువాలని పార్టీ సీనియర్ నాయకుడు, కార్మిక విభాగం జిల్లా కార్యదర్శి షేక్ నయీమ్ కోరారు. పట్టణంలోని 33వ వార్డులో గడపగడపకూ ప్రచారం నిర్వహించి మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో మత సామరస్యం విరజిల్లినట్లు తెలిపారు. మైనార్టీలను గుర్తించిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు అబ్బు యూసుఫ్, అల్తాఫ్, ఆరీఫ్, జానయ్య, కాజా మొహినుద్దిన్, నసీర్ పాల్గొన్నారు.

మఠంపల్లి : మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ యాతవాకిళ్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, నాయకులు బాలాజీనాయక్, కోలాహలం కృష్ణం రాజు, లక్ష్మీనరసింహరాజు, రామచంద్రయ్య, కొమ్ము సైదులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : అనంతారంలో ప్రచారం చేస్తున్న ఒంటెద్దు నర్సింహారెడ్డి

అర్వపల్లి : అర్వపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్

సూర్యాపేట రూరల్ : సఫవత్‌తండాలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తిరుమలగిరి : పట్టణంలోని 12వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మునగాల : కలకోవలో ఓటు అభ్యర్థిస్తున్న సత్తయ్యగౌడ్

నాగారం : ఈటూరులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆత్మకూర్.ఎస్ : ఏపూరులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నేరేడుచర్ల : నేరేడుచర్లలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గరిడేపల్లి : గంగానగర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ నెమ్మాది భిక్షం

కోదాడ రూరల్ : తొగర్రాయిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మోతె : రాఘవాపురంలో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు వేణు, శీలం సైదులు



కోదాడ టౌన్ : పట్టణంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు

మఠంపల్లి : యాతవాకిళ్లలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాసిస్ట్ బీజేపీని ఓడించాలి

- ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి డేవిడ్‌కుమార్

బొడ్రాయిబజార్, మే 9 : దేశానికి పాసిస్ట్ ప్రమాదం పొంది ఉందని కావునా ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, దాని భాగస్వామ్య పార్టీలను ఓడించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి డేవిడ్‌కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక చంద్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన ఏఐకేఎంఎస్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేండ్ల మోదీ పాలనలో రాజ్యాంగం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, రాష్ట్రాల హక్కులపై దాడులు తీవ్రమైనట్లు తెలిపారు. మతం, కులం, బాషల పేరిట ప్రజల మధ్య విద్వేశాలను రెచ్చగొట్టి చీలికలు సృష్టిస్తుందన్నారు. దాడులకు చట్టబద్ధత కల్పించడానికే 2024 ఎన్నికల్లో గెలుపునకు బీజేపీ తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. కావునా అంతా ఐక్యంగా ఉంటూ ఓటుతో తిప్పికొట్టాలని కోరారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, పెద్దింటి రంగారెడ్డి, ఎం.కనకారావు, శ్రీనివాస్‌రెడ్డి, పి.నాగన్న, బయం లింగయ్య, దుదియా పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి డేవిడ్‌కుమార్

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన -తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశితో రుణగ్రహితలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహితలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహితలు/హామీదారును కోరుతూ రుణగ్రహితలకు/హామీదారకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహితలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రికోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది: **20-మే-2024**న **మ. 12.30** గం. నుండి **మ. 3.30** గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
రుణగ్రహితలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	నకిరేకల్ TG	xxxxxxxxxxxx5722	కట్ల అపర్ణ	124161	16-జనవరి-24	30	28.6
2	నకిరేకల్ TG	xxxxxxxxxxxx0746	వేముల గోపి	57069	26-జూన్-23	12.1	12.05
3	మిర్యాలగూడ	xxxxxxxxxxxx9854	వడిత్యా సలీమా	116044	28-ఫిబ్రవరి-24	35.1	32
4	నల్గొండ	xxxxxxxxxxxx9986	పాక స్వామి	118236	01-ఫిబ్రవరి-24	29.7	27.62
5	కోదాడ NAO TG	xxxxxxxxxxxx7310	బడుగుల వెంకటేష్	334399	28-ఫ